ప్రమాదాలు జరిగినా పట్టించుకోరా?

- అధ్వానంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేయరా?
- కల్యాణ లక్ష్మి కోసం ఎన్నాళ్లు ఎదురుచూపులు
- మంత్రుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోరా?
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

కొల్చారం: పోతాన్ శెట్టి పల్లి చౌరాస్తా వద్ద చెరువును తల పిస్తున్న రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

కొల్చారం, సెప్టెంబర్ 29: మండలంలోని పోతాన్‌శెట్టిపల్లి చౌరస్తా వద్ద మెదక్ జోగిపేట్ ఆర్‌అండ్‌బీ రోడ్డు గుంతలమయమై ప్రమా దాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోరా అని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మండిపడ్డారు. ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ఆమె మండలంలో పర్యటించారు. ఈ సంద ర్భంగా నాయకులు పోతాన్‌శెట్టిపల్లి చౌరాస్తా రోడ్డు దుస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె పోతాన్‌శెట్టిపల్లి చౌరస్తా వద్దకు చేరుకుని రోడ్డును పరిశీలించారు. రోడ్డు అధ్వానంగా మార డాన్ని చూసి అక్కడ నుంచి ఆర్‌అండ్‌బీ డివిజన్ ఎస్సీకి ఫోన్ చేసి, వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోతాన్‌శెట్టిపల్లి చౌరస్తా వద్ద మెదక్ జోగిపేట్ ఆర్‌అండ్‌బీ రోడ్డు గుంతలమయమై నిండా నీరు నిలిచి, చెరువును తలపిస్తుందన్నారు. ఆర్‌టీసీ బస్సుకు సైతం ప్రమాదం జరిగి పట్టీలు విరిగిపోయాయన్నారు. తాను మండ లంలో పర్యటించిన ప్రతిసారి ఈ రోడ్డు విషయాన్ని ప్రస్తావిస్తు

నర్సాపూర్: క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

న్నానని, సమస్య పరిష్కారం కాలేదన్నారు. మంత్రులు కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహా మెదక్‌ను సందర్శించినప్పుడు తాను మెదక్, జోగిపేట్ రోడ్డు మరమ్మతులు చేయించాలని కోరా నన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం అవసరమని, డ్రైనేజీ నిర్మాణం చేసి సమస్య పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. త్వరలోనే ఆర్ అండ్‌బీ శాఖ మంత్రికి మెమోరాండం ఇచ్చి మెదక్, జోగిపేట్ రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరతానన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీకి నోచుకోవా?

మండలంలో కల్యాణలక్ష్మి చెక్కులు విడుదలై ఏడాది గడుస్తున్నా పంపిణీకి నోచుకోలేదన్నారు. కొన్ని మండలాల్లో చెక్కుల కాల పరి మితి ముగియడంతో రెన్యువల్ చేసిన దాఖలాలున్నాయన్నారు. ఈ నియోజవర్గంలో తాము చెక్కులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కొల్చారంలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు చెక్కులు విడుద లయ్యాయని వాట్సాప్ స్టేటస్‌లు పెట్టడంతో ప్రజలు అడుగుతు న్నారన్నారు. మంత్రి వచ్చి చెక్కులు ఇస్తారని కాంగ్రెస్ నాయకులు

కొల్చారం: బీఆర్ఎస్ నాయకుడు పాడెపు నారాయణ కుమారుడి దశదిన కర్మలో శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే

ప్రచారం చేస్తున్నారన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. మండలం లోని రంగంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయ కుడు పాడెపు నారాయణ కుమారుడు నిఖిల్ ఇటీవల మృతిచెం దాడు. ఆయన దశదిన కర్మకు హాజరై నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన ఎం.అనిల్‌తో పాటు మరో కుటుంబానికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. విద్యార్థిని ఈ.నందిని గతేడాది పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించింది. ఆమెను అభినం దించి, ప్రోత్సాహక నగదు అందజేశారు. తుక్కాపూర్‌లో పర్య టించి మృతిచెందిన బొడ్ల అనంతప్ప, దొడ్ల శ్రీశైలం, దొడ్ల భుజంగం, ఎనగండ్లలో మాజీ ఎంపిటీసీ కవితా శ్రీనివాస్ కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గౌరీ శంకర్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, అరిగె రమేశ్, నాయకులు ముత్యంగారి సంతోష్‌కుమార్, మాజీ సర్పంచులు కొమ్ముల యాదాగౌడ్, చిట్యాల యాదయ్య, నెల్లి కిష్టయ్య, సిద్దిరాములు, మల్లేశం, సోమ నర్సింహులు, బాగారెడ్డి, విఠల్‌రెడ్డి, రవీందర్, దుర్గేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నర్సాపూర్, సెప్టెంబర్ 29: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటి దని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. నర్సాపూర్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మున్సిపాలిటీకి చెందిన నాయికోటి వాల్మీకి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.25 వేలు మంజూరయ్యాయి. బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఎన్జీవోస్ కాలనీకి చెందిన ఆఫ్రిన్ ఫాతి మాకు మంజూరైన రూ.57 వేల చెక్కును అందజేశారు. కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, బీఆర్ఎస్ నాయ కులు సత్యంగౌడ్, సూరారం నర్సింహులు, షేక్ హుస్సేన్, రింగుల ప్రసాద్, సుధాకర్‌రెడ్డి, వినయ్, ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

కౌడిపల్లి, సెప్టెంబర్ 29 : కౌడిపల్లి మండలం కూకట్లపల్లి గ్రామా నికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సుగ్గి మూర్షద్ తండ్రి ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మా రెడ్డి వారిని పరామర్శించారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ కాంతా రావు, మాజీ ఉపసర్పంచ్ రాములు, గ్రామకమిటి అధ్యక్షులు జజ్జరి వెంకన్న, నాయకుడు రాజు, ప్రవీణ్‌కుమార్, పద్మారావు తదితరులు ఉన్నారు.

రోడ్లను మరమ్మతులు చేయించాలి

మహాసభలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి మల్లేశం

నర్సాపూర్, సెప్టెంబర్ 29: డివిజన్‌లోని అన్ని మండలాల్లో పాడై పోయిన రోడ్లకు మరమ్మతులు చేయించాలని సీపీఎం జిల్లా కార్య దర్శి ఏ.మల్లేశం డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రం లోని యాదవ ఫంక్షన్ హాల్‌లో జరిగిన నర్సాపూర్ ఏరియా మహా సభలో ఆయన మాట్లాడారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు నర్సమ్మ, మల్లేశం, బస్వరాజ్, ఏరియా కమిటీ కార్యదర్శి నాగ రాజు, జిల్లా కమిటీ సభ్యులు మల్లేశం, వాసు, నాయకుడు గౌరయ్య పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ఆర్థిక సాయం చేస్తున్న కో-ఆప్షన్ మాజీ సభ్యుడు గౌస్

నిజాంపేట, సెప్టెంబర్ 29: రాంపూర్ గ్రామానికి చెందిన పొన్న బోయిన దేవరాజు కుంటలో పడి మృతి చెందాడు. విషయం తెలు సుకున్న బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మండల కో-ఆప్షన్ మాజీ సభ్యుడు గౌస్‌తో మృతుడి అంత్యక్రియలకు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

చెత్తాచెదారాన్ని తొలిగిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 29: ప్రతిఒక్కరూ శుభ్రతను పా టించాలని మహిళా గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాదేవి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కళాశాలకు చెందిన 50 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు జిల్లా కోర్టు, తెలంగాణ భవన్ పరిసరాలను ఆదివారం శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలు తొలిగించారు.

ఝన్సీలింగాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

రామాయంపేట, సెప్టెంబర్ 29: ఝాన్సీలింగాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీడీవో షాజులుద్దీన్ ఆదివారం ప్రారం భించారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ప్రతిఒ క్కరూ సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారని, అందుకోసం ప్రభుత్వం వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు.

రేగోడ్‌లో అగ్నిహోత్రంపై అవగాహన

అగ్నిహోత్రం కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

రేగోడ్, సెప్టెంబర్ 29: విశ్వ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రేగోడ్ పంచాయతీ వద్ద అగ్నిహోత్రంపై ఆదివారం అవగాహన కల్పించా చారు. సూర్యుడు ఉదయించే వేళ, అస్తమించే వేళ పాటించే పద్ధ తులను వివరించారు. విశ్వ సంస్థ రుద్రప్ప మాట్లాడుతూ పురా తన కాలం నుంచి అగ్నిహోత్రం ఆచారంగా ఉండేదని, ఇప్పుడు అంతరించిపోతున్నదన్నారు. అగ్నిహోత్రం క్రమం తప్పకుండా ఆచరించేవారు శాంతి, సామరస్యం, ఆధ్యాత్మిక ఉద్దరణ అనుభూ తిని కలిగి ఉంటారన్నారు. కార్యక్రమంలో విశ్వ సంస్థ శంకర్, గ్రామస్తులు చంద్రశేఖర్, అంజిబాబు, మాజీ సర్పంచ్ సునీతా నారాయణ పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయ హుండీ లెక్కింపు

రామాయంపేట, సెప్టెంబర్ 29: పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీని ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మీపతి అధ్వ ర్యంలో ఆదివారం లెక్కించారు. రూ.25,720 నగదు, వివిధ కానుకలను భక్తులు సమర్పించినట్లు ఆలయ కమిటీ నిర్వాహ కులు తెలిపారు.

గ్రామీణ విలేకరుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కంది శ్రీనివాస్‌రెడ్డి

రామాయంపేట, సెప్టెంబర్ 29: రాష్ట్ర గ్రామీణ ప్రాంత విలేకరుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కంది శ్రీనివాస్‌రారెడ్డి ఎంపికచేశారు. రాష్ట్ర టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్య క్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి ఆర్.నారాయణ ఉత్తర్వులు జారీచేశారు.

మున్నూరుకాపు మూడో బేడ అధ్యక్షుడిగా ఏసుపాల్

మున్నూరుకాపు సంఘం మూడవ బేడ కార్యవర్గ సభ్యులు

రామాయంపేట, సెప్టెంబర్ 29: మున్నూరుకాపు సంఘం మూడో బేడ అధ్యక్షుడిగా చింతల ఏసుపాల్‌ను సంఘం సభ్యులు ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఆదివారం సంఘ భవనంలో సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం మూడో బేడ అధ్యక్షుడిగా మాజీ ఎంపీటీసీ చింతల ఏసుపాల్, ఉపాధ్యక్షుడిగా దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా వెలుముల యాద గిరి, కోశాధికారిగా మన్నె గోపాల్‌ను ఎన్నుకున్నారు.

లక్ష్మీనర్సింహా స్వామికి ప్రత్యేక పూజలు

శివ్వంపేట, సెప్టెంబర్ 29: సికింద్లాపూర్ పంచాయతీలోని స్వయంభు లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో భక్తులు ఆది వారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన పూజారి ధనుం జయశర్మ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అర్చకులు విద్యాకర్‌చారి, ఈవో శశిధర్‌గుప్తా, సిబ్బంది ఉన్నారు.

చందాలు పోగేసి.. రోడ్డు బాగు చేసి..

- ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూసి విసిగిపోయిన గ్రామస్తులు
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారులు
- రోడ్డు మరమ్మతులకు గ్రామస్తుల చందాలు

గుంతలమయంగా మారిన రోడ్డు

రోడ్డుపై గుంతలను పూడ్చుతున్న గ్రామస్తులు

నర్సాపూర్,సెప్టెంబర్ 29: రోడ్డు మరమ్మతు చేయించా లని ప్రభుత్వాన్ని వేడుకొని.. వేడుకొని విసుగెత్తిపో యారు. కండ్ల ముందే వాహనాలు పాడైపోతుంటే చూసి తట్టుకోలేకపోయారు. రోడ్డుపై ఇక నరకయాతన తాము పడలేమని నడుం బిగించారు. ప్రభుత్వం రోడ్డు మరమ్మతులు చేయించదని భావించిన గ్రామస్తులు తామే బాగు చేసుకునేందుకు ముందుకు కదిలారు. చేయి చేయి కలిపారు. తలా కొన్ని డబ్బులేసుకుని ఆ రోడ్డును బాగు చేసుకున్నారు.

అధ్వానస్థితిలో ఉన్న రోడ్డును చూసి..

నర్సాపూర్ మండలంలోని నాగులపల్లి గ్రామానికి చెందిన కొంతమంది యువకులు అధ్వానస్థితిలో ఉన్న రోడ్డును చూసి చలించిపోయారు. ప్రభుత్వం ఎలాగో రోడ్డు మరమ్మతులు చేయించదని భావించిన వాళ్లు ఓ అడుగు ముందుకేశారు. తామే రోడ్డును బాగు చేసుకుం దామనే నిర్ణయానికి వచ్చారు. ట్రాక్టర్లు, కార్లు ఇతర వాహనాలు ఉన్న యజమానులను చందాలు అడగా లని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడువుగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి అందులో వాహనదా రుల నెంబర్లను యాడ్ చేసి ప్రతిఒక్కరూ రూ.500 చొప్పున ఇవ్వాలని కోరారు. దీనికి అంగీకరించిన వాహనదారులు, ఇతర గ్రామస్తులు కూడా డబ్బులు ఇవ్వడంతో మొత్తంగా సుమారు రూ.40 వేలు జమ చేశారు.

రూ.40 వేలతో 4 కి.మీ రోడ్డు

నర్సాపూర్ మండలంలోని మూసాపేట్ గ్రామం నుంచి హత్నూరా మండలం దౌల్తాబాద్ వరకు సుమారు 4 కి.మీ బీటీ రోడ్డు గుంతలమయమైంది. దీంతో ఆ రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర అవ స్థలు పడాల్సి వస్తున్నది. వాహనాలు తరుచూ పాడైపో తున్నాయి. అధికారులు, ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మరమ్మతులకు నోచుకోవడం లేదు. ప్రభుత్వం మీద ఆధారపడకుండా తామే ఏదో చేయా లని గ్రామంలోని కొంతమంది యువకులు చర్చించు కున్నారు. డబ్బులు చందాలుగా వేసుకున్నారు. యుద్ధ ప్రతిపాదిక జేసీబీ, ట్రాక్టర్లను తెప్పించి కాళేశ్వరం కాల్వలో నుంచి మొరం, మట్టిని తీసుకొచ్చి గుంతలు పూడ్చారు. తాత్కాలికంగా రోడ్డు మరమ్మతులు చేయిం చుకున్నారు. ప్రభుత్వం స్పందించి బీటీ రోడ్డు వేయిం చాలని కోరుతున్నారు.

ఏడుపాయలకు పోటెత్తిన భక్తులు

రాజగోపురంలో అమ్మవారికి పూజలు

పాపన్నపేట, సెప్టెంబర్ 29: ఏడుపాయల్లోని వన దుర్గాభవానీ మాత సన్నిధిలో ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా సింగూరు ప్రాజెక్టుకు భారీగా వరద రావ డంతో రెండు గేట్లు ఎత్తి ఘనపూర్ ఆనకట్టకు నీటిని వదిలిన సంగతి తెలిసిందే. దీంతో ఆ నీరు ఆలయం ముందు నుంచి రావడంతో ఆలయాన్ని మూసి వేసి, రాజగోపురంలో పూజలు నిర్వహిస్తున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మంజీరా నదిలోని ఆయా పాయల్లో పుణ్యాస్నానాలు చేసి, అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకుని,

పూజలు అందుకుంటున్న అమ్మవారు

మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా ఆలయ ఈవో చంద్ర శేఖర్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, రవివీర్ కుమార్, నర్సింలు, వర్ణాచారి, రాజు తదిత రులు ఏర్పాట్లు చేశారు. పాపన్నపేట్ ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ బందోబస్తు చర్యలు చేపట్టారు.

వన్ బీ పేరిట అడ్డగోలు వసూళ్లు

- దోచుకుంటున్న మీ సేవ యజమానులు
- పట్టించుకోని అధికారులు

కౌడిపల్లి, సెప్టెంబర్ 29: కొన్ని రోజులుగా ప్రభుత్వం రైతు రుణమాఫీలో తప్పనిసరిగా వన్ బీ అడుతున్నది. రైతులు వన్ బీ కోసం వెళితే ఒక వన్ బికి రూ.70 చొప్పున వసూ లు చేస్తూ మీసేవ యజమానులు నిలువునా దోచుకుంటున్నారు. ఇప్పుడు కోపరేటీవ్ బ్యాంకులో సభ్యత్వ నమోదు కోసం వెళ్తే ఒక్కో సెట్‌కు రూ.80 వసూలు చేస్తున్నారు. కౌడిపల్లి మండల కేంద్రం మహమ్మద్ నగర్ సొసైటీ బ్యాంకులో సభ్యత్వ నమోదు ప్రక్రి య చేపట్టారు. ఇందుకోసం రైతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా, ఇదే ఆదనుగా మీసేవ ఇంటర్నెట్ షాపు యజమానులు ఒక్కో రైతు నుంచి ఒక వన్ బీ ప్రింట్, ఆధార్ కార్డు బ్యాంకు అకౌంట్, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్‌ల కోసం సెట్టుకు రూ.70 నుంచి 90 వరకు వసూలు చేస్తున్నారు. గతంలో పంట రుణమాఫీ విషయంలో బ్యాంకు అధికా రులు వన్ బీ తప్పనిసరిగా అడగడంతో ఒక్కో రైతు నుంచి రూ.90 వసూలు చేశారు. ఉన్నతాధికారులు స్పందించి దోపిడీని అరిక ట్టాలని రైతులు కోరుతున్నారు.

పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

కుమార్ (ఫైల్)

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 29: పరిస్థితి విష మించి వ్యక్తి మృతి చెందిని ఘటన మండలం లోని రుద్రారంలో ఆదివారం జరిగింది. ఎస్సై నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రా మానికి చెందిన కుమార్ (47) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. గురువారం కు మార్ మద్యం తాగి అర్ధరాత్రి తన ఇంటి పక్క న ఉన్న రమేశ్ ఇంటి గడపపై గడ్డి వేసి నిప్పం టించి వెళ్లి పోయాడు. తన గడపపై కుమార్ నిప్పు పెట్టాడని రమేశ్ గుర్తించాడు. ఎక్కడ త నను పిలిచి పంచాయితి పెడుతారేమోనని భయాందోళనకు గురైన కుమార్ పురుగు మం దు తాగాడు. ఇది గ్ర హించిన కుటుంబ స భ్యులు గాంధీ దవాఖా నకు తరలించారు. కు మార్ చికిత్స పొందు తూ పరిస్థితి విషమిం చడంతో శ నివారం మృతి చెందాడు. మృతు డి కుమారుడు మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దొంగల ముఠా అరెస్ట్

నర్సాపూర్, సెప్టెంబర్ 29: పలు ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్ప డిన ముఠాను నర్సాపూర్ పోలీ సులు పట్టుకున్నారు. ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం.. నర్సా పూర్‌లో శనివారం అర్ధరాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న సంగారెడ్డి జిల్లా ఝరాసంఘం మండలానికి చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. విచార ణలో మొత్తం ఏడుగురు దొంగత నాలు చేస్తున్నట్లు తేలింది. 5 నుంచి ఆరుగురు వ్యక్తులు ఓ కారులో వచ్చి రాత్రి పూట ఇండ్ల తాళాలను పగలగొట్టి విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్తుంటారు. వీరు నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని నత్నాయిపల్లి, చిలిపిచెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫైజాబాద్, చండూర్, జిన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో సోలక్‌పల్లి, దాడిగూ డెంలో దొంగతనాలు చేశారు. నర్సాపూర్ పీఎస్‌లో 2 కేసులు, చిలిపిచెడ్ పీఎస్‌లో 2 కేసులు జిన్నారం పీఎస్‌లో రెండు కేసులు ఉన్నాయి. ఈ ముగ్గురిని నర్సా పూర్ సీఐ జాన్‌రెడ్డి అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 12 తులాల బంగారం స్వాధీనం చేసుకు న్నారు. వీరిని జైలుకు పంపామని, ఇంకా నలుగురిని పట్టుకుంటా మని ఎస్సై లింగం తెలిపారు. ఎస్సీ ఆదేశాల మేరకు సీఐ జాన్ రెడ్డి, ఎస్సై లింగం, సర్కిల్ క్రైమ్ స్టాఫ్ ఉపేందర్, శ్రీకాంత్, పోచయ్య, సీసీఎస్ కానిస్టేబుల్ రాము స్పెషల్ టీమ్‌గా ఏర్పడి పట్టుకున్నట్లు పేర్కొన్నారు.

కొయ్యగుట్ట మల్లన్నకు ప్రత్యేక పూజలు

మెదక్‌రూరల్, సెప్టెంబర్ 29: మంబోజి పల్లి శివారులోని మల్లన్న స్వామి ఆల యంలో ఆదివారం మల్లికార్జున స్వామికి పూజారి మల్లన్న ఆధ్వర్యంలో బిల్వాప త్రాలతో ప్రత్యేక పూజలు చేశారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 29: ఎస్జీటీ ఉపాధ్యాయుల సమస్యల పరి ష్కారానికి పీఆర్టీయూ కృషి చేస్తున్న దని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. ఆదివారం మెదక్‌లో జరిగిన పీఆర్టీయూ జిల్లా సర్వసభ్య సమావే శంలో ఆయన మాట్లాడుతూ అర్హత గల ఎస్జీటీలకు పీఎస్ హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్, పీడీలుగా ఉద్యోగో న్నతులు ఇప్పించుటకు పీఆర్టీయూ విశే షంగా కృషి చేస్తున్నదన్నారు. బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీలకు మిగిలిపోయిన 5400 టీఎస్ హెచ్ఎం పోస్టుల్లో భర్తీ అయ్యేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామన్నారు. రాబోయే పీఆర్సీలో ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్ల మధ్య అంతరాన్ని తగ్గించేలా ఉండబోతుం దన్నారు. అన్ని సబ్జెక్ట్ స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి పొందిన వారందరూ ఎస్జీటీ ఉపాధ్యాయులేనన్నారు. రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గుండు లక్ష్మణ్ మాట్లాడుతూ 317 ఉపాధ్యాయుల సమస్యలకు త్వరలో పరి ష్కారం కానుందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యా యులకు హెల్త్ కార్డులు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు. ప్రభుత్వ డైట్ కళాశాలలో ఖాళీలు, డిప్యూటీ డీఈవో పోస్టులు భర్తీ చేయడానికి కృషి చేస్తున్నామ న్నారు. జిల్లా అధ్యక్షుడిగా సుంకరి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సామ్యానాయక్ ఎన్నిక య్యారు. సమావేశంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నిజాంపేట: ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

నిజాంపేట, సెప్టెంబర్ 29: నిజాంపేటలోని రేణుకా ఫంక్షన్ హాల్‌లో స్థానిక ఉన్నత పాఠశాలలో 1990-91 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఉపాధ్యాయు లను 33 ఏండ్ల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల య్య, జనార్దన్‌రెడ్డి, రాజిరెడ్డి, మల్లయ్య, రాజేందర్, గంగాప్రసాద్, తిరుపతి, బాబు, సంజీవ్, సత్యం, సిద్ధి

రామాయంపేట: అక్కన్నపేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాములు, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రామాయంపేటలో..

రామాయంపేట, సెప్టెంబర్ 29: అక్కన్నపేట గ్రామా నికి చెందిన 1978 నుంచి 82 వ పదో తరగతి బ్యాచ్‌ల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళం ఘనంగా జరిగింది. హెచ్ఎం.మోహన్‌కుమార్, మోహన్‌రెడ్డి, బాలరాజు, రఘురాములు, హనుమంతు, శంకరయ్య, మంజూ రలి, పిద్ద రాములును సన్మానించారు.

శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శివ్వంపేటలో..

శివ్వంపేట, సెప్టెంబర్ 29: గోమారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ 2008-2009 బ్యాచ్ పూర్వ విద్యా ర్థులు గోమారంలోని జీవైఆర్ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మే ళనం నిర్వహించారు. అప్పటి ఉపాధ్యాయులు జగన్నా థరావు, మహిపాల్‌రెడ్డి, శివకుమార్, రత్న, సుమతి, ప్రతిభ, శ్రీనివాస్, లక్ష్మీనారాయణలను ఘనంగా సన్మా నించారు.

ఎక్కడ చూసినా కోతుల గుంపులు

- వెంట పడి కరుస్తున్నా పట్టించుకోని అధికారులు
- కోతులు పట్టాలని కోరుతున్న ప్రజలు

చేగుంటలో కోతులను బంధించి తరలించేందుకు ఏర్పాటు చేసిన బోను

చేగుంట, సెప్టెంబర్ 29: చేగుంటలో కొన్ని రోజులుగా ఎక్కడ చూసినా కోతులు గుంపులు, గుంపులుగా తిరు గుతున్నాయి. ఇండ్లలోకి చొరబడి సామాన్లను నష్టం చేయడం, మనుషులపై దాడి చేస్తున్నాయి. చేగుంటలో కోతుల బాధ నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలనే లక్ష్యంతో ప్రముఖ సంఘ సేవకులు మహ్మద్ రఫిక్ మిత్రుడి సహకారంతో రెండు, మూడు రోజుల నుంచి కోతులు పట్టిస్తున్నాడు. ఇప్పటివరకు 300 కోతులు పట్టించాడు. చేగుంటలోని మార్కెట్ గోదాంల వద్ద ఉన్న కోతులను కూడా పట్టించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అడవులలో పండ్ల మొక్కలు పెంచాలి

ఫారెస్టు అధికారులు అడవిలో కాయలు, పండ్ల మొక్కలు పెంచాలి. పండ్ల చెట్లు లేక అటవీ ప్రాంతం నుంచి కోతు లు జనా వాసాల్లో చేరి ప్రజలను ఇబ్బం దులు పెడుతున్నాయి. కోతులు రాకుండా ఉండా లంటే అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాలి.

– మమ్మద్ రఫిక్, చేగుంట

**కోతులతో